నిలువెత్తు తెలంగాణ ఠీవి

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


శనివారం SATURDAY 10.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 226 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



ప్రత్యేక కథనాలు లోపలి పేజీల్లో..



చరణ్‌సింగ్



స్వామినాథన్

# పీవీకి భారతరత్న

## భారత గతిని మార్చిన సంస్కర్తకు దేశ అత్యున్నత పురస్కారం

## కేంద్రం ప్రకటనతో సగర్వంగా ఉప్పొంగిన తెలంగాణ గుండె

## దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన పీవీ నరసింహారావు

## ఆర్థికం నుంచి అణుశక్తి దాకా.. పాలనపై చెరగని ముద్ర

## ఆయనతోపాటు చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకూ భారతరత్న

## అన్నదాత ఆత్మబంధువు చౌదరి.. హరిత పితామహుడు ఎంఎస్

*పాములపర్తి వేంకట నరసింహారావు..*

*అనంత ఆకాశాన్ని అరచేతి అద్దంలో*
*చూపించే ప్రయత్నం చేస్తే.. రెండక్షరాల పీవీ!*
*రాజకీయాల్లో నారసింహం! సాహిత్యంలో సహస్రఫణి!*
*వ్యూహరచనలో మేరునగం! స్థితప్రజ్ఞతలో హిమాలయం!*
*తెలంగాణ నేల జగతికిచ్చిన కోహినూర్ వజ్రం.. మేలైన భారతరత్నం*
*తరగని విజ్ఞాన ఖని.. తరతరాల జ్ఞానభూమి.. పీవీ!*



తెలంగాణ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, వ్యూహ రచనా దురంధరుడు, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు, తాత్విక యోగి, దక్షిణాది నుంచి తొలి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించింది. ఆయనతోపాటు మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కూ కేంద్రం అత్యున్నత పురస్కారం ప్రకటించింది.

దేశ రాజకీయాల్లో అత్యంత అరుదైన నేత, అసాధారణ ప్రజ్ఞాశీలి పీవీ. ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరేసిన తెలుగుమేధ పీవీ. ఆర్థిక రంగం నుంచి అణుశక్తి కార్యక్రమం వరకు.. అంతర్గత భద్రత నుంచి విదేశాంగ విధానం దాకా.. దేశ తలరాతను తిరగరాశారు పీవీ. అప్పుల ఊబిలో కూరుకుపోయి బంగారం తాకట్టుపెట్టే దశ నుంచి తప్పించి, లైసెన్స్‌రాజ్ సంకెళ్ల నుంచి విముక్తం చేసి.. భారత గతిని, దుర్గతిని మార్చిన దార్శనికుడు. సంస్కరణలతో స్వేచ్ఛావాణిజ్యానికి ద్వారాలు తెరిచి, సంక్షోభాలను సైలెంట్‌గా పరిష్కరించారు. దేశాన్ని ప్రబల ఆర్థికశక్తిగా నిలిపారు. అసలు సిసలైన మేలిమి భారత రత్నం.. పీవీ! శతజయంతి ఉత్సవాలు ఇటీవలే పూర్తయిన వేళ.. మహానేత పీవీని వరించి తనను తానే గౌరవించుకున్నది భారత రత్న పురస్కారం! ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే!.. అందుకే మాతృభూమి తెలంగాణ సంతోషంతో మురిసిపోతున్నది. స్వస్థలం వంగర సగర్వంతో సంబురపడుతున్నది.



## • గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీజీ

మన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుజీని భారత రత్నతో సత్కరిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. విశిష్ట పండితుడు, రాజనీతిజ్ఞుడిగా ఆయన భారతదేశానికి వివిధ హోదాలలో విస్తృత సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా అనేక సంవత్సరాల పాటు పార్లమెంట్, శాసనసభ్యుడిగా చేసిన కృషి ఎప్పటికీ గుర్తుంటుంది. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయటంలో పీవీజీ దూరదృష్టితో కూడిన నాయకత్వం కీలక పాత్ర పోషించింది. దేశ శ్రేయస్సు, అభివృద్ధికి అది బలమైన పునాది వేసింది. భారతదేశాన్ని ప్రపంచ మార్కెట్లకు పరిచయం చేస్తూ ఆర్థికాభివృద్ధిలో కొత్త శకాన్ని ప్రోత్సహించిన ప్రధానిగా రావుగారి పదవీకాలం గుర్తుండిపోతుంది. అత్యంత క్లిష్టమైన మార్పుల నేపథ్యంలో భారతదేశ విదేశాంగ విధానం, భాష, విద్యా రంగాలకు ఆయన అందించిన సహకారం మరువలేనిది. సాంస్కృతిక, మేధో వారసత్వాన్ని సుసంపన్నం చేసిన అసలైన నాయకుడు పీవీ నరసింహారావు.

*- ఎక్స్ వేదికగా సందేశంలో ప్రధాని మోదీ*



## ప్రధాని మోదీకి కేసీఆర్ థ్యాంక్స్

### పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం

### బీఆర్ఎస్ పార్టీ డిమాండ్‌ను ఆమోదించినందుకు ధన్యవాదాలు

### పీవీకి కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సన్నిహితులతో తలచుకున్న కేసీఆర్

### మోదీ తగు న్యాయం చేశారని వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): భారతదేశ మాజీ ప్రధానమంత్రి, తెలుగు బిడ్డ, ఆర్థిక సంస్కర్త, సాహితీ వేత్త, తెలంగాణ ఠీవి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు హర్షం వ్యక్తంచేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారానికి కేంద్రం పీవీని ఎంపిక చేసిందని తెలియగానే కేసీఆర్ ఎంతో › 12వ పేజీలో

## ఇక పొత్తునెలా కాదనగలను!



- బీజేపీతో పొత్తుపై ఆర్ఎల్డీ చీఫ్ జయంత్ చౌదరి వ్యాఖ్య
- తన తాత చరణ్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వడంపై హర్షం
- 'దిల్ జీత్ లియా' అంటూ ప్రధాని మోదీపై ప్రశంసలు
- త్వరలో ఎన్డీయేతో జట్టు కట్టనున్నట్టు సంకేతాలు › 13



అగ్గు మధుకర్ (ఫైల్)

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

### అప్పు తీర్చే మార్గం లేక ఆదిలాబాద్ జిల్లాలో ఒకరు..

### మిర్చిపంట దెబ్బతిన్నదని ములుగు జిల్లాలో మరొకరు

జైనథ్(బేల)/కన్నాయిగూడెం, ఫిబ్రవరి 9: పంటలు చేతికి రాక, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఆదిలాబాద్, ములుగు జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు ఇలా.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాటన్ గ్రామానికి చెందిన రైతు ఏనుగు లచ్చారెడ్డికి సొంత భూమి రెండున్నర ఎకరాలు ఉండగా, మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నారు. గురువారం రాత్రి కాపలా ఉండేందుకు పొలానికి › 11వ పేజీలో

## 28న లాసెట్ నోటిఫికేషన్

**1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

**ఉన్నత విద్యామండలి షెడ్యూల్**

**15 నుంచి ఈసెట్ దరఖాస్తులు**

› 8

